మురుగు సమస్యకు చెక్



పటేల్‌నగర్‌లో డ్రైనేజీని శుభ్రం చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ మురుగునీటి సమస్యపై గత నెల 29న 'మురుగు..పరుగు'అనే శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి సంబంధిత జలమండలి అధికారులు మంగళవారం స్పందించారు. గౌలిపురా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీ మురుగునీటి సమస్యను సిబ్బంది పరిష్కరించారు.

వైద్యుల సేవలు అమూల్యమైనవి



జియాగూడ: వైద్యుల సేవలు అమూల్యమైనవని హైదరాబాద్ రాయల్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ప్రమోద్ గోపిశెట్టి అన్నారు. సోమవారం రాత్రి డాక్టర్ బీసీ రాయ్ జయంతి, జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని సీనియర్ డెంటల్ సర్జన్ డాక్టర్ రాకేష్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ డెంటల్ సర్జన్ డాక్టర్ పావనీ కె.రెడ్డికి పండ్ల బొకేను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.దిలీప్ ఆనంద్, జొన్నాడ రూప తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణ చర్యలేవీ?

- బస్తీల్లో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం
- మొరాయిస్తున్న ఫాగింగ్ యంత్రాలు
- విజృంభిస్తున్న దోమలు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



మాన్గార్ బస్తీలో పేరుకుపోయిన చెత్తాచెదారం

నాంపల్లి: బస్తీలను జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. జ్వరపీడితుల సంఖ్య పెరగడంతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. దోమలతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి జ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వైద్యాధికారులు చెప్తున్నారు. క్షేత్రస్థాయిలో దోమలను నివారించే చర్యలు అధికారులు చేపట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నాంపల్లి నియోజకవర్గంలో మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, అహ్మద్‌నగర్, రెడ్‌హిల్స్, మురాద్‌నగర్, మెహిదీపట్నం, గుడిమల్కాపూర్ డివిజన్లు ఉన్నాయి. వీటిలోని ప్రతి డివిజన్‌లో మురికివాడలు ఉన్నాయి. ఇక్కడ సుమారుగా నాలుగు లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రతి డివిజన్‌లో రహదారుల పక్కన చెత్తకుప్పలు, మురుగు నిల్వలు, దుకాణాల వద్ద కొబ్బరి బోండాలు, టీ కప్పులు, కన్‌స్ట్రక్షన్స్ ఇండ్లు, సెల్లార్లు, ఇతర నిల్వలు ఉండటంతో దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. గతంలో దోమల నివారణకు ప్రతి వార్డుకు ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసినా అవి పనిచేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరికొన్ని వార్డుల్లో ఫాగింగ్ యంత్రాలు మూలకు చేరుకున్నాయి. మురికివాడల్లో పారిశుద్ధ్య పనులు అంతంత మాత్రంగా చేపడుతుండటంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫాగింగ్ వంటి కార్యక్రమాలను ప్రతి బస్తీలో చేపట్టకపోవడంతో దోమల తీవ్రత అధికంగా ఉంది. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అక్కడక్కడా పారిశుద్ధ్య పనులు చేపట్టినా అవి పెద్దగా సత్ఫలితాలు ఇవ్వడం లేదు. లార్వాను నాశనం చేయడంతో పాటు దోమల ఉత్పత్తిని తగ్గించేందుకు బస్తీల్లో ఫాగింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నత్తనడకన యాంటీ లార్వల్ ఆపరేషన్..

సర్కిల్–12 పరిధిలో ఫాగింగ్ చేయడానికి ఎనిమిది బృందాలు పనిచేస్తున్నాయి. డివిజన్‌కు ఒకటి చొప్పున నిత్యం ఫాగింగ్ చేయాలి. అలాగే యాంటీ లార్వల్ ఆపరేషన్ కోసం ప్రస్తుతం 44 బృందాలు పనిచేస్తున్నాయి. ఒక్కో టీమ్‌లో ఇద్దరేసి చొప్పున ఉంటారు. వీరు రోజుకు 250 ఇళ్లల్లో యాంటీ లార్వల్ ఆపరేషన్‌లో భాగంగా మందును పిచికారి చేస్తారు. కానీ యాంటీ లార్వల్ ఆపరేషన్ క్షేత్రస్థాయిలో మందకొడిగా సాగుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. బస్తీల్లో ఎంటమాలజీ విభాగానికి చెందిన అధికారులు పాల్గొని దోమలపై దండయాత్ర, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అంటూ పలు కార్యక్రమాలు నామమాత్రంగా చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారు. అవగాహన కార్యక్రమాలు ముగిసిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉందనే దానిపై పరిశీలించిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో మురికివాడల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది.

భవన నిర్మాణాలతోనే సమస్య..

నియోజకవర్గంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ భవనం ఒక్కొక్కటి ఏడు నెలల నుంచి ఏడాది పాటు నిర్మాణాలు జరుగుతుంటాయి. ఈ భవన నిర్మాణాలే దోమల వృద్ధికి నిలయాలు అవుతున్నాయి. దోమల నివారణకు భవన నిర్మాణ యాజమాన్యాలు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. అలాంటి భవనాల యాజమాన్యాలకు ఎంటమాలజీ విభాగం అధికారులు పెనాల్టీ వేసే అధికారం ఉంది. కానీ అధికారులు ఇప్పటి వరకు పెనాల్టీ వేసిన దాఖలాలు కనిపించడం లేదు. అలాగే సెల్లార్లలో కూడా దోమల వృద్ధికి స్థావరాలు ఉన్నాయి. సెల్లార్లలో యాంటీ లార్వల్ ఆపరేషన్ జరగాలి.

చర్యలు తీసుకుంటాం..

బస్తీల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వార్డు కార్యాలయాల సిబ్బందికి సూచించాం. ఫాగింగ్ ద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించే ప్రయత్నం చేస్తాం. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. సిబ్బందిని పంపించి మురుగు నిల్వలు తొలగింపజేస్తాం. ఫాగింగ్ యంత్రాలు అన్నీ పనిచేస్తున్నాయి. యంత్రాలు పనిచేయడం లేదన్న విషయం అవాస్తవం.

– నూరుల్లా ఖాన్, ఎంటమాలజీ అధికారి

గోల్కొండ కోటలో 'మెట్టుమెట్టుకు బొట్టు'



గోల్కొండ: గోల్కొండ కోటలో వచ్చే వారం ప్రారంభం కానున్న ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు ముందు కోటలోని నగీనాబాగ్ నుంచి అమ్మవారి ఆలయం వరకు గల మెట్లకు బొట్టు పెడతారు. ఇందులో భాగంగా అమ్మవారి వృత్తిపని సంఘం వారితో పాటు కోట పరిసరాలకు చెందిన మహిళలు ×మెట్టుమెట్టుకు బొట్టు×కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మంగళవారం నుంచి మెట్లను శుభ్రపరిచి మెట్టుమెట్టుకూ బొట్టు పెట్టే కార్యక్రమం ప్రారంభమైంది. వృత్తిపని వారి సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి



రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నితిన్ నందకర్

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని చెల్లించాలని భారతీయ జనతా యువ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షుడు నితిన్ నందకర్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ కూడా పయనిస్తుందని మండిపడ్డారు. జాబ్ కేలండర్‌ను తక్షణమే విడుదల చేసి 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం నాంపల్లి తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

8వ పే కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి



శంకర్‌రావును సత్కరిస్తున్న మజ్దూర్ యూనియన్ నేతలు

నాంపల్లి: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ హైదరాబాద్ జనరల్ బ్రాంచ్ కార్యాలయ ప్రారంభోత్సవం మంగళవారం నాంపల్లిలో జరిగింది. ఈ కార్యాలయాన్ని జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, జోనల్ అధ్యక్షుడు శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు మాట్లాడుతూ..రైల్వే కార్మికుల హక్కుల సాధన కోసం మజ్దూర్ యూనియన రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఎనిమిదవ పే కమిషన్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు మజ్దూన్ యూనియన్‌లో చేరారు. మజ్దూర్ యూనియన్‌లో చేరిన కార్మికులకు కండువా కప్పి ఆహ్వానించారు. మజ్దూర్ యూనియన్ జోనల్ కోశాధికారి సరోజినీ రెడ్డి, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయ్ భాస్కర్, భారాటీ, సిసియాస్ ప్రెసిడెంట్ స్వామి, ఏడీఎస్‌లు నాగలక్ష్మి, చైర్మన్ గోపాల్, సెక్రెటరీలు వర ప్రసాద్, ఢిల్లీరావు, శ్రీనివాస్, సమయ్య, వేద ప్రకాష్, రాజేందర్, అంజయ్య, హైదరాబాద్ జనరల్ బ్రాంచ్ కోశాధికారి ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాతబస్తీ బోనాలకు రావాలని తలసానికి ఆహ్వానం



తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న గాజుల అంజయ్య తదితరులు

చార్మినార్: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో కమిటీ మాజీ చైర్మన్ పాటిల్ సదానంద్ యాదవ్, రాకేష్ తివారి, జనగామ మధుసూదన్ గౌడ్, కమిటీ ప్రస్తుత ఉపాధ్యక్షుడు మధుసూదన్‌యాదవ్ తదితరుల బృందం తలసానిని కలిసి ఆహ్వానం అందజేశారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

గోల్కొండ: మజ్లిస్ విజయం ప్రజా విజయమని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా మంగళవారం ఆయన గురుమిట్కల్‌లోని సయ్యద్ షా మత్‌వాలే హుసేనీ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ స్థానం నుంచి గెలిచిన అసదుద్దీన్ ఒవైసీ తన సెక్యులర్ విధానాలతో ప్రజల ఆదరణ పొందారన్నారు. అంబేడ్కర్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న మజ్లిస్ పార్టీ ఎప్పుడూ బీసీలు, దళితులకు అండగా ఉంటూ వస్తుందన్నారు. ఆయన వెంట దూద్‌బౌలి కార్పొరేటర్ మహ్మద్ సలీం, మజ్లిస్ నాయకులు టకీచాంద్ పీర్ తదితరులున్నారు.



సయ్యద్ షా మత్‌వాలే హుసేనీ దర్గాలో ప్రార్థనల్లో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ కోట బోనాలకు భారీ బందోబస్తు



మాట్లాడుతున్న డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

గోల్కొండ: గోల్కొండ కోట బోనాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో కోట బోనాల నిర్వహణపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోల్కొండ కోట బోనాలకు తెలంగాణలోనే ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. వివిధ శాఖల సమన్వయంతో బోనాలు విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ బి.సైదులు, కాంగ్రెస్ నాయకుడు టి.జీవన్‌సింగ్, మైత్రి కమిటీ చైర్మన్ ఎస్.రాజువస్తాద్, అధ్యక్షుడు అబీద్, అజామ్‌ఖాన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన



చార్మినార్: హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయ పునర్ నిర్మాణ 25వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో అమ్మవారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు జరిగాయి. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా జరిగిన సహస్ర నామ కుంకుమార్చన పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో జరిగిన పూజల అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఆలయం కమిటీ ప్రతినిధులు రాజేష్, మధుసూదన్ యాదవ్, ప్రవీణ్‌కుమార్ గౌడ్, హన్స్‌రాజ్, బుల్లెట్ శ్రీధర్, నగేష్, సంజయ్ సర్దా, దినేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈసారి 25వ పునర్ నిర్మాణ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవాలను పురస్కరించుకుని గత నెల 27వ తేదీ నుంచి ప్రారంభించిన అన్న ప్రసాద వితరణ ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

యాకుత్‌పురా: పాతబస్తీ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హరిబౌలీలోని రిఫ్‌-ఏ-ఆయమ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ పుల్లరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్ రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్, సభ్యులు భాస్కర్, కార్తీక్, నిషాంత్, సాయినాథ్, శ్రావణ్, భార్గవి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేయాలి



నోట్ బుక్స్ అందజేస్తున్న ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు

చార్మినార్: విద్యార్థులు కాలాన్ని వృథా చేసుకోకుండా ఉన్నత విద్యాభ్యాసం వైపు దృష్టి సారించాలని భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య అన్నారు. శక్తి గణపతి ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన కమిటీ మాజీ చైర్మన్లు పాటిల్ సదానంద్ యాదవ్, రాకేష్ తివారి, కమిటీ ఉపాధ్యక్షుడు మధుసూదన్ యాదవ్ తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ అందజేశారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

డబీర్‌పురా: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రెయిన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎ.మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..డబీర్‌పురాకు చెందిన మహ్మద్ తురబ్ అలీ ఖాన్ (43) ట్రక్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్తాపం చెందిన తురబ్ అలీ ఖాన్ ఈనెల 1న రాత్రి 10.30 గంటలకు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న రెయిన్‌బజార్ పోలీసులు మృతదేహన్ని స్వా. దీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు సర్టిఫికెట్లు అందజేయాలి



సుల్తాన్‌బజార్: తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాల ఉమ్మడి వేదిక నేతలు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ..తమ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అధికారికంగా సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి వేదిక నేతలు డాక్టర్ టి.రమేష్, డాక్టర్ బాలబ్రహ్మచారి, డాక్టర్ హుస్సేన్, డాక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'వాటర్‌బోర్డులో రిటైర్డ్ ఉద్యోగులకు ఎక్స్‌టెన్షన్ ఇవ్వొద్దు'



మంత్రి సీతక్కను సత్కరిస్తున్న పోల్కం శ్రీనివాస్

అబిడ్స్: మెట్రో వాటర్‌బోర్డులో రిటైర్డ్ ఉద్యోగులకు ఎక్స్‌టెన్షన్ ఇవ్వొదని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ అన్నారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో వాటర్‌బోర్డులో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు తిరిగి అవకాశాలు కల్పిస్తూ వాటర్‌బోర్డును నాశనం చేశారన్నారు. మంగళవారం మంత్రి సీతక్కను ఆయన కలిసి సత్కరించి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. లక్షలాది మంది నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించారన్నారు. వాటర్‌బోర్డులో రిటైర్డ్ ఉద్యోగులకు తిరిగి ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం ద్వారా నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. వాటర్‌బోర్డులో రిటైర్డ్ ఉద్యోగులకు తిరిగి అవకాశం కల్పించకుండా తాను సీఎం రేవంత్‌రెడ్డికి లిఖితపూర్వకంగా తెలుపుతానన్నారు.

బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వేణుగోపాల్ రావు తదితరులు

సుల్తాన్‌బజార్: బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు అర్కార వేణుగోపాల్‌రావు అన్నారు. శ్రీకృష్ణ దేవారాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లోని తెలుగు భాషా నిలయంలో పీవీ నరసింహారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయి విద్యార్థుల వ్యాసరచన పోటీల్లో విజేతలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీవీ నరసింహారావును నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవారాయ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కేవీ రమణాచారి ఉపాధ్యక్షుడు కె.చంద్రప్రకాష్ రావు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి డాక్టర్ కె.సరస్వతి, డాక్టర్ విజయ సామరాజు, పీవీ ప్రభాకర్‌రావు ఉదయవర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం



పేట్ల బురుజు ఆసుపత్రిని పరిశీలిస్తున్న రాష్ట్ర వైద్య ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్

దూద్‌బౌలి: పేదల వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందజేస్తున్నదని రాష్ట్ర వైద్య ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్ అన్నారు. మంగళవారం ఆయన పేట్ల బురుజు ఆధునిక ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని సందర్శించి ఇక్కడ జరుగుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని కొన్ని వార్డులను సందర్శించిన ఆయన చికిత్స పొందుతున్న కొంత మంది రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్య సేవలను అందజేయడంలో సంబంధిత వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆయనతో పాటు జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ పద్మజ, డాక్టర్ సుధీర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజనీరెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ సహకారంతోనే మంగళ్‌హాట్ అభివృద్ధి



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శశికళ కృష్ణ

అబిడ్స్: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సహకారంతోనే మంగళ్‌హాట్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ శశికళ కృష్ణ పేర్కొన్నారు. శివలాల్‌నగర్‌లో తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో డివిజన్ నలుమూలలా తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు, వీధి దీపాల ఏర్పాటు ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామన్నారు. అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బబ్లు గౌడ్, సురేష్ సింగ్, రాజన్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్, హరినాథ్, వివేక్, రితేష్ సింగ్, మహేందర్ యాదవ్, సంతోష్ సింగ్, అక్షక్ షిండే, సంకేత్ సింగ్, రాజ్‌కుమార్, నితిన్ రాజ్, బాబు, ఫూల్‌సింగ్ పాల్గొన్నారు.

మల్లికార్జున ఖర్గేను కలిసిన నాయకులు



యాకుత్‌పురా: టీ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, సెట్విన్ మాజీ డైరెక్టర్, టీ పీసీసీ కార్యాదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్ మంగళవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను న్యూ ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

జగదాంబిక బోనాల ఉత్సవ కమిటీ ఇన్‌చార్జిగా చంటిబాబు



లంగర్‌హౌస్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బోనాల ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవ కమిటీ ఇన్‌చార్జి కారుకొండ చంటిబాబు అన్నారు. గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ నూతన కమిటీని దేవాదాయ శాఖ నియమించింది. 14 మంది సభ్యులకు చంటిబాబును ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. చంటిబాబు మాట్లాడుతూ..28 ఏళ్లుగా తాను పార్టీకి చేసిన సేవలు గుర్తించి ఇప్పుడు అమ్మవారి సేవకు అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీలో కాంత అరవింద్, శోభాపాండే, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, రాధిక, జె.రాకేష్, అనిల్‌కుమార్ యాదవ్, నరేష్‌కుమార్, సంతోష్ కుమార్ ఉన్నారు.

జాతీయ రహదారిలో రెండు కార్లు ఢీ..

ఇద్దరికి గాయాలు

జియాగూడ: పురానాపూల్ 100 ఫీట్ల జాతీయ రహదారిలో ఎదురెదురు వచ్చిన రెండు కార్లు ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ రామస్వామి తెలిపిన వివరాల ప్రకారం..పోలీస్ స్టేషన్ పరిధిలోని 100 ఫీట్ల జాతీయ రహదారిలో సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో కర్ణాటక యాద్గిర్‌కు చెందిన సొహెల్ (23) విద్యార్థి, కొత్తగూడెంకు చెందిన హస్రత్(27) ట్యాక్సీ డ్రైవర్. స్థానిక ఎస్‌బీఏ గార్డెన్‌లో ఫంక్షన్‌కు హాజరై పురానాపూల్ వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న సొహెల్ కారును ఢీకొట్టాడు. దీంతో రెండు కార్లు కొంతమేరకు ధ్వంసం కాగా ఇరువురికి గాయాలయ్యాయి. ఈ రహదారిలో రెండేళ్ల నుంచి పైప్‌లైన్ నిర్మాణం పనులు కొనసాగుతుండగా సింగిల్ రోడ్డు కావడంతో ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉత్తర భారతీయులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి



అజయ్ సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నిర్మల్‌కుమార్ యాదవ్

అబిడ్స్: ఉత్తర భారతీయులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని గోషామహల్‌కు చెందిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా ఉన్న ఉత్తర భారతీయుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నూ ఢిల్లీలో ఆల్ ఇండియా కాంగ్రెస్ అగ్ర నాయకుడు క్యాప్టెన్ అజయ్ సింగ్‌కు ఆయన వినతిపత్రంతో పాటు తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ..లక్షలాది మంది ఉత్తర భారతీయులు గోషామహల్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో కీలకపాత్ర పోషించిన ఉత్తర భారతీయులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తే ఉత్తర భారతీయులకు ఎంతో లాభం ఉంటుందన్నారు.

వైద్య శిరోమణి అవార్డుల ప్రదానం

గన్‌ఫౌండ్రీ: మెగాసిటీ నవకళా వేదిక ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశేషంగా సేవలందిస్తున్న పలువురికి వైద్య శిరోమణి అవార్డులను ప్రదానం చేశారు. అంతకు ముందు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ..వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, ఎమ్మార్వో ఎస్తర్ వర్ణ, న్యాయవాదులు డీఎల్ పాండు సుధీర్‌కుమార్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లికార్జున్‌రావు, రాఘవ పాల్గొన్నారు.